---

## అంతయు నీవే హరి పుండరీకాక్ష

ప: అంతయు నీవే హరి పుండరీకాక్ష చెంత నాకు నీవే శ్రీ రఘురామా

చ: కులమును నీవే గోవిందుడా, నా - కలిమియు నీవే కరుణానిధీ,

తలపును నీవే ధరణీధరా, నా - నెలవును నీవే నీరజనాభా /

చ: తనువును నీవే దామోదరా, నా - మనికియు నీవే మధుసూదనా,

వినికియు నీవే విట్ఠలుడా, నా - వెనకముందు నీవే విష్ణుదేవుడా

చ: పుట్టుగు నీవే పురుషోత్తమా కొన నట్టనడుము నీవే నారాయణా,

యిట్టె శ్రీవేంకటేశ్వరుడా నాకు నెట్టన గతి యింక నీవే నీవే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla